GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 292 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 22-2025 | పేజీలు : 3



## ప్రధాని మోదీతో వాన్స్ భేటీ

- వాణిజ్య ఒప్పందంపై చర్చ

**టీ మీడియా ,ఏప్రిల్ 21 , ఢిల్లీ బ్యూరో:**

భారత పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. తొలుత దిల్లీలోని లోక్ కళ్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధాని అధికారిక నివాసానికి వాన్స్‌తో పాటు ఆయన భార్య, ముగ్గురు పిల్లలు ఇవాన్, వివేక్, మిరాబెల్ వచ్చారు. వీరికి ప్రధాని మోదీ స్వయంగా వెళ్లి ఆహ్వానించారు.అమెరికాలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రపంచ దేశాలపై ట్రంప్ సుంకాల యుద్ధాన్ని ప్రకటించారు. ఈ సంకాలను నివారించేందుకు భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో వాన్స్?తో భేటీ నేపథ్యంలో పరస్పర వాణిజ్య ఒప్పందంపై చర్చించేందుకే ఈ భేటీ జరిగింది. రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాన్ని వేగవంతం చేయడంపై ఇద్దరు నాయకుల మధ్య చర్చలు దృష్టి సారించే అవకాశం ఉంది.

# నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం రండి

## జపాన్ పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

**టీ మీడియా, ఏప్రిల్ 21 ,హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని, కలిసి నవ ప్రపంచాన్ని నిర్మిద్దామని జపాన్ పారిశ్రామికవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామని సీఎం ఆకాంక్షించారు. హైదరాబాద్?లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని, ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్టును ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఒసాకో ఎక్స్‌పో తెలంగాణ పెవెలియన్‌ను ప్రారంభించిన సీఎం అనంతరం జపాన్ పారిశ్రామికవేత్తలతో విడివిడిగా చర్చించారు.



### భారతదేశం నుంచి పాల్గొంటున్న తొలి రాష్ట్రం

జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. కిటాక్యూషు నగరం నుంచి ఒసాకా చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఇవాళ ఉదయం భారత పెవిలియన్?లో ప్రత్యేక తెలంగాణ జోన్ ప్రారంభించారు. ఐదేళ్లకు ఒకసారి జరిగే ఒసాకో ఎక్స్‌పోలో భారతదేశం నుంచి పాల్గొంటున్న తొలి రాష్ట్రం తెలంగాణేనని ప్రభుత్వం తెలిపింది. ఒసాకా ఎక్స్‌పో వేదికపై తెలంగాణ సంస్కృతి, పారిశ్రామిక అనుకూల వాతావరణం, సంప్రదాయ కళలు, పర్యాటక ఆకర్షణలను ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే సందర్శకులకు చాటి చెప్పేలా పెవెలియన్‌లో ఏర్పాట్లు చేశారు. ఈ వేదిక ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

### అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దాం

పెవిలియన్ ప్రారంభించిన తర్వాత పలువురు జపాన్ పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి బృందం వేర్వేరుగా సమావేశమైంది. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఒసాకా వరల్డ్ ఎక్స్‌పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందన్నారు. తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని సీఎం పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

### ఎంతో నేర్చుకోవాల్సి ఉంది

ఐటీ, బయో టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్?టైల్స్? రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్?లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు. జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్క్?ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేయనున్నామని, ఈ విషయంలో టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు.





## ఉపాధి కల్పన కోసం మూడంచెల వ్యూహం

- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు
- 100కు పైగా కంపెనీలు
- మెగా జాబ్ మేళా,5 వేల ఉద్యోగలు

**టి మీడియా, ఏప్రిల్ 21, మధిర :**

కోరి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పన కోసం ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.5 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో సోమవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూఉద్యోగ మేళాలో 100కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా పాలకులు యువత ను నిర్లక్ష్యం చేశారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా మొదట పబ్లిక్ సర్వీస్

మిగతా 3లో..

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

### దుఃఖ సముద్రంలో క్రైస్తవ ప్రపంచం

**టి మీడియా, ఏప్రిల్ 21, ఢిల్లీ బ్యూరో :**

పోప్ ఫ్రాన్సిస్ ఇక లేరు. సోమవారం ఉదయం పోప్ మరణించారని వాటికన్ వర్గాలు ప్రకటించాయి. పోప్? తన జీవితమంతా చర్చి సేవకు అంకితమయ్యారని వెల్లడించాయి.1936 డిసెంబర్? 17న అర్జెంటీనాలో జన్మించిన ఆయన, 2013లో 266వ పోప్?గా నియమితులయ్యారు. లాటిన్ అమెరికా దేశాల నుంచి పోప్?గా నియమితులైన తొలి వ్యక్తిగా ఆయన నిలిచారు. పోప్? ఫ్రాన్సిస్? పేదల పట్ల ఎంతో దయతో ఉండేవారు. ఆయన పెట్టుబడిదారీ విధానాన్ని విమర్శించేవారు, వాతావరణ మార్పుల పట్ల ఆందోళన వ్యక్తం చేసేవారు.



**చిన్నప్పుడే ఊపిరితిత్తుల్లోభాగాన్ని తొలగింపు**

వాస్తవానికి దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న ఫ్రాన్సిస్? యువకుడిగా ఉన్నప్పుడే ఆయన ఊపిరితిత్తుల్లోని ఓ భాగాన్ని తొలగించారు. 2025 ఫిబ్రవరిలో ఆయన శ్వాసకోశ సమస్యలతో జెమెల్లి ఆసుపత్రిలో చేరారు. అది డబుల్ న్యుమోనియాగా మారింది. ఆయన 38 రోజులపాటు ఆసుపత్రిలోనే ఉండి, తరువాత కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. అయితే తన అధికారిక నివాసానికి వెళ్లడానికి ముందు ఆనవాయితీ ప్రకారం, పోప్ ఫ్రాన్సిస్?- సెయింట్ మేరీ మేజర్ బాసిలికాకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఈ ఏప్రిల్? 20న (ఆదివారం) ఆయన ఈస్టర్ సందర్భంగా క్రైస్తవులకు సందేశం కూడా ఇచ్చారు. కాగా ఇప్పుడు 88 ఏళ్ల వయస్సులో ఆయన మరణించారు.పోప్ చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం ఈస్టర్ సందర్భంగా చాలా రోజు తర్వాత ఆయన ప్రజల్లోకి వచ్చారు. దాదాపు నెల రోజుల పాటు ఆసుపత్రి చికిత్స తర్వాత పోప్ మార్చి 24న తన నివాసం కాసా శాంటా మార్టాకు తిరిగి వచ్చారు. ఆసుపత్రి నుంచి తిరిగి వచ్చిన తరువాత తనను చూడాటానికి వచ్చిన ప్రజలకు కూడా ఆయన ఆశీర్వాదం అందించారు.

**శరణార్థుల పాదాలు కడిగిన పోప్**

తరచూ సామాజిక అంశాలపై కూడా ఆయన వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థులకు పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావించేవారు.

మిగతా 3లో..

# వ్యవసాయ రంగాన్ని యాంత్రీకరిస్తాం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రెండు రోజుల్లో బోనస్
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 21, నిజామాబాద్ :**



భవిష్యత్ లో వ్యవసాయ రంగాన్ని యాంత్రీక రిస్తా మని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు వచ్చే ల పంటల సాగు చేయాల న్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూ చన తోనే నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాట యిందన్నారు. త్వరలోనే రైతు భరోసా రైతు ఖాతా ల్లో వేస్తామని తెలిపారు. సోమ వారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో రైతు మహోత్సవ కార్యక్రమానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వ రరావు, జిల్లా ఇన్చార్జ్ మంత్రికి జూపల్లి, రాష్ట్ర ప్రభుత్వ సలహాహాదారులు షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమం తు, టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యేలు దన్పాల్ సూర్య నారాయణ, పైడి రాకేష్ రెడ్డి, పోచారం శ్రీని వాస్ రెడ్డి, భూపతిరెడ్డి, ఈరవత్రి అనిల్ , జాతీ య బోర్డు చైర్మన్ పల్లె గంగారె డ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ముఖ్య అతి థిలుగా హాజ రయ్యారు.

### జిల్లా కు వ్యవసాయ కళాశాల

ఈ సభలో తుమ్మల మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిజామాబాద్ జిల్లా కు వ్యవసాయ కళాశాల మంజూరు చేస్తా మని తెలిపారు. తెలంగాణ లో సాగయ్యేప్రతి పంటకు కనీస మద్దతు ధర అమలు చేస్తామన్నారు షుగర్ ఫ్యాక్టరీలు పునరు ద్దరి స్తామని మంత్రి తెలిపారు. పసుపు బోర్డు లోరైతులకు ఉపయుక్తంగా కార్యక్ర మాలు చేపట్టాలన్నారు. ఆర్థికపరంగా ప్రభుత్వానికి కష్టాలున్నా రూ 33 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. డ్రిప్ వ్యవసాయం చేసే రైతు లందరికీ ఏదడిగితే అది నిజామాబాదు జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చి అం దజేస్తామన్నారు.కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి రాష్ట్రం లో రైతు సంక్షేమ పథకాలకు సహా యం చేయాలని అడి గాం..అందుకు సానుకూల స్పందన వచ్చిందని మంత్రి తుమ్మల తెలిపారు.వడ గండ్ల వానలు తదితర కార ణాల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టపరి హారం కూడా త్వరలోనే అందజేస్తాం.రైతులు శాస్త్రవేత్తల సూచనలక నుగుణంగా సాగు చేస్తూ రైతు మహోత్సవవాన్ని సద్వినియోగం చేసుకోం డని మంత్రి తుమ్మల రైతులని కోరారు. యేటా పంటలను ఎంఎస్ పీకి కొని తక్కువ ధరకు కొని అమ్ము తూ నష్టపోతున్నా రైతు లు పండించే జొన్న, మక్క తదితర ఏ పంటనైనా కొంటామని తెలిపారు. ఆయిల్ ఫాం పంట వేయండి..ప్రభుత్వ సహ కారం ఉంటుంది..24 గంటల్లో కొని 24 గంటల్లో డబ్బులు మీ ఖాతాల్లో వేయిస్తామని మంత్రి తెలిపారు. ఆదాయం ఉన్న పంటలను పండించండి..ప్రకృతి, క్రిమి కీటకాలు వ్యాపార వర్గాలు రైతుల మీద దాడి చేస్తు న్నా వారినిఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు.


### రెండు రోజుల్లో బోనస్ : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎంఎస్పీ, బోనస్ విషయంలో రెండు రోజుల్లో రైతుల అకౌంట్లో అకౌంట్లలో వేస్తమని నీటి పారుదల,సివిల్ సప్లయ్స్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి గన్నీ బ్యాగుల కొరత లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించి ప్రత్యేక చర్యలు చేపడతామన్నా రు. రైతుల్లో చైతన్యం అవగాహన పెంచేందుకు రైతు మహొా త్సవం ఏర్పాటని అన్నారు. ప్రాణహిత చేవేళ్ల ప్రాజె క్టులకు గత ప్రభుత్వం 1.81 కోట్లు ఖర్చు పెట్టినా ఒక్క ఎకరానికి నీరివ్వ లేదు. ఒకటి రెండు నెలల్లో పనులు ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తి చేస్తా మన్నారు. నెలాఖరులోపు టెండర్లు పిలిచి నిజాం సాగ ర్ పూడిక తీయించి ఆయ కట్టుకు నీరందిస్తామ న్నారు. గుత్ప ఎత్తిపోతల ఎక్స్టెన్షన్ కు నిధులిచ్చి పూర్తి చేస్తాం..చెక్ డ్యాంలు అవసరమైన చోట నిర్మించి పూర్తి చేయిస్తామని ఉత్తంకుమార్ రెడ్డి తెలిపా రు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరం దించేలా చర్యలు చేపడుతున్నామని అన్నా రు.సన్నరకం బియ్యం రేషన్ షాపుల ద్వారా ఎక్కడా లేని విధంగా రూ 3 కోట్ల పది లక్షల మందికి తెలంగాణలో ఇస్తున్నా మని తెలిపారు. గత బిఆ ర్ఎస్ లక్ష కోట్లతో మొదలు పెట్టిన కాళేశ్వరం నిరుప యోగంగా ఉన్నా రికార్డు స్థాయిలో రైతులు పంటలు పండించారు.దేశంలో ఎక్క డా లేని విధంగా తెలంగాణ లో 281 లక్షల మెట్రిక్ టన్నులు పండించిన ఘన త రైతులది రైతు ప్రభు త్వానిదన్నారు. తెలంగా ణలో సమర్ధవంతంగా ధా న్యం కొనుగోలు ప్రక్రి య. ఎక్కడైనా లోపాలు జరిగితే నా దృష్టికి తీసుకురండని మంత్రి చెప్పారు.రైతు మహోత్సవం కార్యక్రమంలో అతిథులు మాట్లాడిన అనంతరం రైతు మహోత్సవంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రులు సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, మానాల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాతాళానికిగంగమ్మ

- 10 మీటర్ల కంటే దిగివకు నీటిమట్టం

**టి మీడియా, ఏప్రిల్ 21, హైదరాబాద్ బ్యూరో :**



రాష్ట్రంలో ఎండలు పెరిగిపోయాయి. దీంతో నీటి వాడకం కూడా అదే స్థాయిలో ఉంటోంది. చెరువులు, వాగులు, కుంటలు అడుగంటుతున్నాయి. భారీ జలాశయాల్లో నిల్వలు ఆవిరైపోతున్నాయి. దీంతో ఈ ప్రభావం భూగర్భ జలాలపై పడుతోంది. చివరి దశలో ఉన్న పంటలను రక్షించేందుకు పాతాళగంగను మరింతగా తోడేందుకు అన్నదాతలు ప్రయత్నం చేస్తున్నారు.భూగర్భ జలాలు పెరగవు : భూగర్భ జలవనరుల శాఖ నివేదికను పరిశీలిస్తే మార్చి నెల తెలంగాణ రాష్ట్ర సగటు నీటి మట్టం 9.91 మీటర్ల వద్ద నమోదు అయింది. గత సంవత్సరం ఇదే మార్చిలో 9.69 మీటర్ల వద్ద ఉంది. ఆ తర్వాత ఆగస్టు చివర్లో కుంభవృష్టి కురవడంతో రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలమట్టం పెరిగింది. అక్టోబరు నుంచి వర్షాలు సన్నగిల్లడంతో క్రమేపీ నెలనెలా భూగర్భ జలమట్టం పడిపోతూ వస్తోంది. ప్రస్తుత ఏప్రిల్‌లో క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో అడపాదడపా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అయినా వాటితో భూగర్భ జలాలు పెరగవని నిపుణులు అంటున్నారు.ఆ జిల్లాల్లో తోడేస్తున్నారు : తెలంగాణలోనే ఎక్కువగా భూపాలపల్లి జిల్లాలో భూగర్భ జలం వేగంగా అడుగంటుతోంది. ఫిబ్రవరితో పోల్చితే మార్చిలో ఏకంగా 6.24 మీటర్ల లోతుకు పడిపోయింది. సంగారెడ్డిలో 2.34, సిద్దిపేట జిల్లాలో 2.62, మేడ్చల్ మల్కాజిగిరిలో 2.15, యాదాద్రి భువనగిరిలో 2.11 మీటర్ల లోతుకు చేరుకుంది. ములుగు, మెదక్, నిజామాబాద్, కామారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, జనగామ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోనూ నీటి తోడకం అధికంగానే ఉంది.

# జూన్ 2 నాటికి భూ సమస్యల పరిష్కారం

- వచ్చేనెల నుంచి గ్రామపరిపాలనా అధికారులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**టి మీడియా, ఏప్రిల్ 21, హైదరాబాద్ / నల్గొండ/ రంగారెడ్డి:**

భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.భూభారతి పేదలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులకు, భూములున్న ఆసాముల కోసం తీసుకొచ్చిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా చందంపేట మండలం, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ



భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. వచ్చే నెల 1 నుంచి గ్రామపరినపాలనాధికారుల నియామక చర్యలు ప్రారంభమవుతాయని మంత్రి గారు తెలిపారు. జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. మే 1 నుండి అన్ని జిల్లాలలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని, అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా పైలెట్ మండలంగా తీసుకునే విషయమై ఆలోచిస్తామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించనున్నామని, ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటివారం నుండి పంపించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్

మిగతా 3లో..

# ఉమ్మడి అనంత జిల్లాకు తీరని శోకం

- పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులు

**టీ మీడియా,ఏప్రిల్ 21,అనంతపురం :**

అకాల వర్షాలు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాలను అతలాకుతలం చేశాయి. పిడుగు పాట్లతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ఈదురుగాలుల ధాటికి విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికి వచ్చిన పంట వర్షార్పణం కావడంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.అనంతపురం జిల్లా ఉరవకొండలో ఈదురుగాలుల ధాటికి విద్యుత్? స్తంభాలు నేలకొరిగాయి. ఆదివారం రాత్రి పలుచోట్ల కరెంట్ సరఫరా నిలిపోయింది. ఓ విద్యుత్ స్తంభం రోడ్డు మీద పడింది. పక్కనే ఉన్న ఇళ్ల మీద పడకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బెలుగుప్ప మండలం నక్కలపల్లిలో ఓ ఇంటిపై పిడుగు పడి పిట్టగోడ కొంత భాగం దెబ్బతింది. శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో ఈదురుగాలులతో కూడిన ఓ మోస్తరు వర్షం బీభత్సం సృష్టించింది. ఎక్కడికక్కడ విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. తనకల్లు మండలం బొంతలపల్లి వద్ద ఈదురుగాలుల ధాటికి వేపచెట్లు విరిగి విద్యుత్ స్తంభాలపై పడ్డాయి. పెద్ద పెద్ద వృక్షాలు రోడ్డుపై పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రొక్లెయిన్ల సాయంతో వృక్షాలను రోడ్డుపై నుంచి తొలగించారు. గాండ్లపెంట మండలం కటారుపల్లి పరిసరాల్లో ఈదురుగాలులకు మామిడి కాయలు రాలిపోగా అరటి తోటలు బాగా దెబ్బతిన్నాయి. పెట్టుబడంతా



బూడిదలో పోసిన పన్నీరైందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. కొత్తచెరువు మండలం తలమర్ల గ్రామంలో పిడుగుపాటు స్థానికులను ఉలిక్కిపడేలా చేసింది. ఉరుములు, మెరుపులతో చిరుజల్లులు కురవగా ఓ కొబ్బరిచెట్టుపై పిడుగు పడి మంటలు ఎగసిపడ్డాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

# కళ్లలో కారం చల్లి



- కట్టేసి కత్తులతో పొడిచి హత్య
- మాజీ డీజీపీ హత్య కేసులో కీలక విషయాలు

**టి మీడియా, ఏప్రిల్ 21, బెంగళూరు:**

కర్ణాటక మాజీ డీజీపీ ఓం ప్రకాశ్ హత్య కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఓంప్రకాశ్‌ను ఆయన భార్య పల్లవీనే హత్య చేసినట్లు తేలగా ఈ క్రమంలో ఆమె అత్యంత పాశవికంగా వ్యవహరించినట్లు వెల్లడైంది. కత్తితో పొడిచే ముందు కళ్లల్లో కారం చల్లిన పల్లవి, తర్వాత ఆయన్ను బంధించి, విచక్షణారహితంగా పొడిచినట్లు గుర్తించారు. అయితే పల్లవి మానసిక స్థితి సరిగా లేదనే వాదన కూడా వినిపిస్తోంది.ఆదివారం మధ్యాహ్నం ఓం ప్రకాశ్, ఆయన భార్య పల్లవి గొడవపడ్డారు. అది తీవ్రరూపం దాల్చగా పల్లవి ఆయనపై కారప్పొడి చల్లిందని పోలీసు వర్గాలు తెలిపాయి. కళ్లు మండుతుండడం వల్ల తీవ్రంగా బాధపడుతున్న ఆయన్ను కట్టేసిన పల్లవి, తర్వాత పలుమార్లు పొడిచి చంపిందని పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో ఆమె ఒక గ్లాస్ బాటిల్‌ను ఉపయోగించిందని చెప్పారు. తర్వాత నిందితురాలు మరో పోలీసు అధికారి భార్యతో వీడియో కాల్‌లో మాట్లాడారన్న పోలీసులు, తన భర్తను తానే చంపేసినట్లు చెప్పారని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే హత్య ఘటన పోలీసుల దృష్టికి చేరింది. దీంతో పల్లవి, ఆమె కుమార్తె క్రితిని అదుపులోకి తీసుకున్నారు.

**ఆస్తి వివాదాలే కారణం**

ఓం ప్రకాశ్ తన బంధువుకు ఒక ఆస్తిని బదిలీ చేశారని, ఆ విషయంలో జరిగిన గొడవే ఈ పరిస్థితికి దారితీసిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ హత్యలో మాజీ డీజీపీ ఓంప్రకాశ్ కుమార్తె క్రితి పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఓంప్రకాశ్ భార్య పల్లవి గత 12 ఏళ్లుగా స్కిజోఫీనియాతో బాధపడుతోందని, చికిత్స కూడా పొందుతోందని ఆమె కుమారుడు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు తన భర్త నుంచి ప్రమాదం ఉందని తరచూ భయపడేదని, ఊహాజనితమైన ఆలోచనలతో ఆందోళనకు గురయ్యేదని తెలిపారు. ఆస్తి గొడవకు సంబంధించి గతంలో ఓంప్రకాశ్‌పై పల్లవి సమీప పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. మొదట పోలీసులు ఫిర్యాదును తీసుకోకపోతే స్టేషన్ ముందు ధర్నా కూడా చేసినట్లు తెలిసింది.బిహార్‌లోని చంపారన్‌కు చెందిన ఓంప్రకాశ్, 1981 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. 2015 మార్చి 1న కర్ణాటక డీజీపీగా బాధ్యతలు చేపట్టి, 2017లో పదవీ విరమణ పొందారు. అనంతరం బెంగళూరులోని %నూ=% లేఅవుట్‌లో నివసిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఓంప్రకాశ్ హత్య సమాచారం తెలుసుకొని ఇంటికి వెళ్లిన పోలీసులు, ఆయన రక్తపు మడుగులో పడి ఉండటాన్ని గుర్తించారు. చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

## తహసిల్దార్ను సన్మానించిన క్రాంతి కుమార్

**టీ మీడియా ,ఏప్రిల్ 21 ,మంథని:**



మంథని తహసిల్దార్ మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతిఇటీవల మంథని తహసీల్దార్ ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించిన గిరివేన కుమారస్వామి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించిన బీజేపీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి మరియు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ వారితో పాటు బీజేపీ నాయకులు నారమల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ క్రియాశీల సభ్యుల సమావేశం

- పట్టణ అధ్యక్షులు ఎ.రాజశేఖర్ గౌడ్

**టీ మీడియా, ఏప్రిల్ 21, వనపర్తి బ్యూరో :**



భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ క్రియాశీల సభ్యుల ముఖ్య సమావేశం సోమవారం వనపర్తి బిజెపి జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ఏ రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, పట్టణ ఇన్చార్జి బి.శ్రీశైలం విచ్చేసి వనపర్తి మున్సిపాలిటీకి సంబంధించి 33 వార్డులకు ఇన్చార్జిలను నియమించుకొని రాబోయే స్థానిక ఎలక్షన్లో అత్యధిక వార్డులో కౌన్సిలర్లను గెలిపించుకొని మున్సిపాలిటీ చైర్మన్ కైవసం చేసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ప్రతి వార్డులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలను వాటి వల్ల ఉపయోగాలను ప్రతి ఇంటికి చేర్చాలి, అలాగే ప్రతి వార్డులో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రాలను సందర్శించి పిల్లలకు, గర్భిణి స్త్రీలకు పసిపిల్లల తల్లులకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పౌష్టికమైన ఆహారం సరైన సమయంలో అందుతుందా లేదా తనిఖీలు చేయాలని, వార్డులో ఉన్నటువంటి ముఖ్యమైన సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని ఈ యొక్క కార్యక్రమంలో ద్వారా కార్యకర్తలకు నాయకులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సబ్బిరెడ్డి వెంకటరెడ్డి, సీతారాములు, భాషెట్టి శీను, సుమిత్రమ్మ, బచ్చురాము, అలివేలమ్మ, కృష్ణగౌడ్, రఘు నాయుడు, ఖలీల్, జ్ఞానేశ్వర్, మోహన్ సాగర్, రాయన్న, ప్రధాన కార్యదర్శులు నవీన్, దంతోజు, నల్లవతుల అరవింద్, కూన శ్రీకాంత్, కడమంచి శివ, రవి నాయుడు,విజయ్ సాగర్, చాణక్య, పవన్, చందు, క్రియాశీల సభ్యులు నాయకులు పాల్గొన్నారు.



## చలో వరంగల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన వివేకానంద్

**టీ మీడియా, ఏప్రిల్ 21, మేడ్చల్:**

బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉద్యమ నాయకులు, జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన “ఛలో వరంగల్” బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల గోడ పత్రికను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అడుగడు గునా వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధనతో బంగారు మయంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ కి, బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. అత్యంత ఘనంగా ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే ఈ రజతోత్సవ వేడుకలకు జీడిమెట్ల డివిజన్ నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లేలా అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, అనిల్, పులి మహేష్, నిజాంపేట్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు, మాజీ డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు మురళీ యాదవ్, రవికాంత్ పాల్గొన్నారు.



## భర్తకు కరెంట్ పెట్టి హత్య

**టి మీడియా, ఏప్రిల్ 21, హైదరాబాద్:**

రోజురోజుకు ఆడవాళ్లు దారుణాలు పెరిగిపోతున్నాయి. రోజు ఎక్కడో అక్కడ వాళ్లు నేరాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రియుడితో కలిసి భర్తలను భార్యలు హత్యచేసిన ఘటనలు మనం చాలానే చూశాం.. కానీ హైదరాబాద్‌లోని కె పి హెచ్ బి లో ఓ మహిళ భర్తపై విరక్తి చెంది అతన్ని చంపి పూడ్చిపెట్టిన ఘటన వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే.. సాయిలు అనే వ్యక్తికి కవిత అనే మహిళతో కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే కుటుంబ కలహాల నేపథ్యంలో కొన్నేళ్లుగా భార్య భర్తలు వేరుగా ఉంటున్నారు. అయితే ఈ భార్య భర్తలు ఇద్దరికి వేరే వ్యక్తులతో వేరువేరుగా వివాహేతర సంబంధాలు ఉన్నాయి. ఇద్దరూ వేర్వేరుగా ఉన్నప్పటికీ భర్త సాయిలు, భార్య కవితను వేధింపులకు గురిచేస్తున్నట్టు తెలుస్తోంది. దీంతో.. భర్త వేధింపులు భరించలేక పోయిన కవిత అతన్ను హత్య చేసేందుకు నిర్ణయించుకుంది. అనుకున్న ప్రకారం చెల్లెలి భర్త సహాయంతో భర్త సాయిలుకు కరెంట్ షాక్ ఇచ్చి హత్య చేసింది భార్య కవిత. సాయిలు మృతదేహాన్ని ఒక స్థలంలో పూడ్చిపెట్టింది. ఆ తర్వాత తన చెల్లిని తీసుకొని అక్కడి నుంచి పారిపోయింది. ఈ హత్య తర్వాత కవిత వాళ్ల సొంతూరుకు వెళ్లిపోయింది. సాయిలు గురించి కుటుంబ సభ్యులు గ్రామస్తులు అడగ్గా.. పని కోసం అని వెళ్లిన సాయిలు కొన్ని రోజులుగా ఇంటికి తిరిగి రాలేదని కవిత చెప్పింది. కవిత మాటలపై అనుమానం వచ్చి సాయిలు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో.. సాయిలు హత్య ఉదంతం బయటపడింది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థులకు బహుమతుల అందజేత

**టీ మీడియా,ఏప్రిల్ 21,గోదావరిఖని :**



గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ఇంటోస్ ప్రశంస పత్రాలు, బహుమతులను, సోమవారం అందజేశారు.ఇటీవల నిర్వహించిన ఇంటోస్ జాతీయ స్థాయి పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థులు విజయం సాధించి,తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతోపాటు,ఇలాంటి ఇతర పోటీ పరీక్షల్లో పాల్గొని విజయం సాధించడం ఆనందంగా ఉందని,ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నటువంటి శ్రీ చైతన్య యాజమాన్యాన్ని కొనియాడారు.అనంతరం విద్యార్థులను ప్రశంస పత్రాలు,బంగారు పతకాలు,బహుమతులతో అభినందించారు.వారిలో హరిణిరెడ్డి మొదటి బహుమతి సాధించి, ట్యాబ్,ప్రశంసాపత్రం, బంగారు పతకాలను అందుకుంది.అంతేకాకుండా అమన్ కుమార్,వర్షిని,ఎం.డి.షాజియా లు రెండవ బహుమతి సిద్దిశ్వర్ మూడో బహుమతి మధురిమ,సాత్విక్,గౌతమ్ లు నాలుగవ బహుమతి ఆద్యపటేల్, రిజ్వాన్,సహస్ర,మిల్కుల్ సుల్వా లు ఐదవ బహుమతులు సాధించి, ప్రశంసా పత్రాలు,బంగారు పతాకాలు,వివిధ రకాల బహుమతులను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజు,పాఠశాల డీన్ శ్యామ్ సుందర్,ఇంచార్జ్ లు కిరణ్,స్రవంతి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయనిధి

- చెక్కు అందజేసిన కోలన్ రాజశేఖర్ రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 21, మేడ్చల్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని భూమిరెడ్డి కాలనీ వాసులు సుంకరి వెంకటేష్ గారు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 45,000/- , ల ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎం ఆర్ఎఫ్ ) ని మంజూరు చేయించారు . కావున ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదగా సహాయనిధి చెక్కును బాధిత కుటుంబ సభ్యునికి అందజేశారు .



## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్

**టీ మీడియా, ఏప్రిల్ 21, వనపర్తి బ్యూరో :**

తడిసిన ధాన్యంను మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.అంకూర్ ఐ.కె.పి సెంటరును సందర్శించి తడిసిన ధాన్యంను పరిశీలించిన జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్.అదివారం అకాల వర్షాలకు కళ్ళాల్లలో నిలువ ఉన్న ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయినారని ధాన్యాన్ని మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని బి.ఆర్.ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ డిమాండ్ చేశారు.రజతోత్సవ సన్నాహక సమావేశం సందర్భంగా సోమవారం వాకిటి శ్రీధర్ మండలములో పర్యటిస్తూ అంకూర్ గ్రామములో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులు పడుతున్న బాధల్ని స్వయంగా విని చలించిపోయారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం సకాలములో కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేయడం వల్ల తడిసిపోవడం జరిగిందని 20రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో పడిగాపులు కాస్తున్న కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటని ఆయన ఘాటుగా విమర్శించారు.ధాన్యం కొనుగోలు చేయకపోవడం కాక వడ్లలో తేమ శాతం ఉందని తాలు ఉందని కుంటి సాకులు చేపడమేటని ప్రశ్నించారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని లేకపోతే బి. ఆర్.ఎస్ తరపున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. వాకిటి శ్రీధర్ వెంట మాణిక్యం, రవిప్రకాశ్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**టి మీడియా, ఏప్రిల్ 21, ముదిగొండ**






మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య-ఝాన్సీరాణి చిన్న కుమారుడు అఖిల్ - రేవతి నూతన దంపతులను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గుడిపూడి బుచ్చిరామయ్య నివాసానికి సోమవారం ప్రత్యేకంగా వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. నూతన దంపతులకు మంచి భవిష్యత్తు కోరుతూ మంగళాశీస్సులు అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా భట్టి ముచ్చటించారు. వారితో పాటు, వైరా ఎమ్మెల్యే శ్రీ రాందాస్ నాయక్, ఖమ్మం డీసీసీ అధ్యక్షుడు శ్రీ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వరరావు కూడా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేలుడు పదార్థాలతో అక్రమార్జన

- పోలీసులకు చిక్కిన వైఎస్సార్సీపీ నేత

**టి మీడియా, ఏప్రిల్ 21, మార్టూరు :**



పేలుడు పదార్థాలను అనధికారికంగా నిల్వ చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన మార్టూరు మండల వైఎస్సార్సీపీ నేత దాసం హనుమంతరావు అక్రమ వ్యాపార సామ్రాజ్యం గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు తదితర మందుగుండు సామగ్రిని అనధికారికంగా సరఫరా చేస్తూ పోలీసులకు చిక్కారు. బాపట్ల జిల్లా మార్టూరు మండల రాజకీయాల్లో వైఎస్సార్సీపీ తరఫున క్రియాశీలకంగా వ్యవహరించే హనుమంతరావు గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి అనుమతులు లేకుండా వాటిని యథేచ్ఛగా పలు ప్రాంతాలకు సరఫరా చేసి అక్రమార్జన చేశారు.కొందరు వైఎస్సార్సీపీ నేతలు, పోలీసులకు నజరానాలు ముట్టజెప్పి తన అక్రమ వ్యాపారం వైపు కన్నెత్తి చూడకుండా చేసుకున్నారు. క్వారీ ప్రాంతం నుంచి సుమారు 40 కి.మీ దూరాన ఏమాత్రం జనావాసాలు సేద్యపు భూములు లేని ప్రాంతాల్లో గోదాము ఏర్పాటు చేసుకుని వాటిని నిల్వ చేసుకోవాలి. ఈయన మాత్రం నాగరాజుపల్లికి సమీపంలో చుట్టూ వ్యవసాయభూములుకలిగినచోటేప్రమాదకరపేలుడుపదార్థాలునిల్వచేసిపలప్రాంతాలకుసరఫరాచేస్తున్నాయంత్రాంగంపట్టించుకోకపోవడంపైవిమర్శలొచ్చాయి.అనధికారిక క్వారీలకు సరఫరా: మార్టూరు, బల్లికురవ, సంతమాగులూరు, చీమకుర్తి, గురిజేపల్లిలోని పలు గ్రానైట్ క్వారీలు, కొండలు పిండి చేయడానికి అవసరమైన జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు ఇతర మందుగుండు సామగ్రి ఇక్కడి నుంచే చాలావరకు సరఫరా అయ్యేదని పోలీసుల విచారణలో వెల్లడైంది. ఎవరైతే మైనింగ్ లీజులు కలిగి ఉంటారో వారికి మాత్రమే లైసెన్సులు కలిగిన వ్యాపారులు వాటిని సరఫరా చేయాలని నిబంధనలు చెబుతున్నాయి.

సదరు నేత ఇవేం లేకుండానే మందుగుండు సామగ్రి సరఫరా చేయడం చూస్తే యంత్రాంగం ఆయనకు ఎలా దాసోహమైందో అర్థమవుతోంది. కొణిదెనలోని ఆయనకు చెందిన ఓ మూతపడిన గ్రానైట్ ఫ్యాక్టరీలోనూ మందుగుండు సామగ్రి అనధికారిక నిల్వలు లభ్యమయ్యాయి.

**పేరేచర్ల స్టోన్ క్రషర్లకు**

గుంటూరు నగర శివారు పేరేచర్ల స్టోన్ క్రషర్లకు మార్టూరు నుంచి బ్లాస్టింగ్ సామగ్రి గతంలో భారీగా చేరిందని, వాటిని ఎవరెవరు కొనుగోలు చేశారో వివరాలు సేకరించే పనిలో పోలీసులు ఉన్నారు. బ్లాస్టింగ్ సామగ్రికి విశాఖలో ఉండే ఎక్స్‌ప్లోజివ్స్ విభాగం అనుమతులు మంజూరు చేస్తుంది. వైఎస్సార్సీపీ నేత అక్రమ వ్యాపార వివరాలను సేకరించిన పోలీసులు ఎక్స్‌ప్లోజివ్ విభాగానికి లేఖ రాసి వారి అనుమతులు ఏమైనా ఉన్నాయా అని కోరారు.నాగరాజుపల్లిలో మిడాల నాగవేణుగోపాల్ పేరుతో ఒక లైసెన్సు ఉంది. దాని గడువు ముగిసింది. ఏం చేసినా ఆయనే చేయాలి. కానీ ఆయన పేరుతో ఉన్న గోదాములో హనుమంతరావు జీరో వ్యాపారం చేస్తున్నారు. ఈ లైసెన్సులు కలిగిన వారు సబ్‌లీజులకిచ్చుకునే అధికారం లేదని డీఎస్పీ రామాంజనేయులు తెలిపారు.

# ఈసారీ వరద కష్టాలు తప్పవు

- లంక గ్రామాల ప్రజల ఆందోళన
- నిధుల కొరతతో పూర్తవ్వని పనులు



**టీ మీడియా, ఏప్రిల్ 21, కోనసీమ:**
గోదావరికి వరద వచ్చిందంటే చాలు.. ఆ ప్రాంతాల ప్రజలకు కంటిమీద కునుకుండదు. వానాకాలమంతా పడవలపైనే ప్రయాణం. కష్టాలు తీర్చేందుకు వేసిన కాలిబాట సైతం వరదకు కోతకు గురై కనుమరుగవుతోంది! శాశ్వత వంతెన కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నా ఆ కల ఇప్పట్లో నెరవేరేలా లేదు. నిధుల కొరతతో ఒక అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కి అన్నట్లుగా బ్రిడ్జి నిర్మాణం సాగుతోంది. గడువు తీరినా వంతెన పూర్తికాకపోవడంతో ఈ సీజన్‌కు కూడా వరద కష్టాలు తప్పేలా లేవని లంకవాసులు కలవరం చెందుతున్నారు.గోదావరికి వరద రావడం, లంకలను నీరు చుట్టుముట్టడం ప్రజలు పడవల్లో తిరగడం! కోనసీమ లంకల్లో ప్రతి ఏటా సాగే ప్రసహనమే ఇది. వంతెన కట్టాలని లంకవాసులు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తుండటంతో, ఎట్టకేలకు వంతెనకు అనుమతులిచ్చారు. కోనసీమలో అత్యధిక లంక గ్రామాలున్న పి.గన్నవరం మండలం జి.పెదపూడి వద్ద వశిష్ఠ గోదావరి పాయపై రెండేళ్ల క్రితం రెండు వరుసల వంతెన నిర్మాణం చేపట్టారు. ఊడిమూడిలంక, బూరులంక, జి.పెదపూడి లంక, అరిగలవారిపేట గ్రామాల ప్రజలు ఈ వంతెన ద్వారా గంటి పెదపూడి చేరుకునేలా ప్రణాళిక రూపొందించారు. దాదాపు 50 కోట్ల అంచనాలతో అసోసియేటెడ్ ఇంజినీరింగ్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థకు నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. 2023లో పనులు ప్రారంభించారు. అయితే గత ప్రభుత్వ నిర్లక్ష్యం, ఆ తర్వాత ఎన్నికలు రావడంతో పనులు నిలిచిపోయాయి. మళ్లీ ఇటీవల అప్రోచ్ పనులు పునఃప్రారంభించారు.అయితే ఈ ఏడాది మార్చి నాటికి పనులు పూర్తి కావాల్సి ఉన్నా ఇంకా వంతెన నిర్మాణం కొనసాగుతూనే ఉంది. ఇప్పటివరకు చేసిన పనులకు కూడా గత ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదు. నిధుల కొరత వేధిస్తున్నా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నిర్మాణ సంస్థ పెద్ద మనసుతో వంతెన పనులు కొనసాగిస్తోంది. ఇప్పటికే వంతెన నిర్మాణం 55 శాతం పూర్తి చేశామని, కూటమి ప్రభుత్వమైనా నిధులు విడుదల చేస్తే వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ అధికారులు చెబుతున్నారు.మరో 2 నెలల్లో మళ్లీ వానాకాలం వచ్చేస్తుంది. ఈలోగా బ్రిడ్జి నిర్మాణం పూర్తికాకపోతే ఈ సీజన్‌లోనూ అవస్థలు తప్పవని లంక గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు భూసేకరణకు సంబంధించి రెండున్నర కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. పరిహారం కోసం రైతులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ సవాళ్లన్నీ అధిగమించి వంతెనను అందుబాటులోకి తెచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లంకవాసులు కోరుతున్నారు.



# ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి బంగారం ధరలు

- తులం రూ.లక్ష

**టీ మీడియా ,ఏప్రిల్ 21 , ఢిల్లీ బ్యూరో:**
ప్రపంచ మార్కెట్ల ప్రకారం చూస్తే ప్రస్తుతం పసిడికి మంచి రోజులు వచ్చినట్టుగా అనిపిస్తుంది. ఎందుకంటే వీటి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. ఈ క్రమంలోనే నేడు (ఏప్రిల్ 21న) స్పాట్ గోల్డ్ ధర ఒక్కసారిగా 1.7% ఎగబాకి ఔన్స్‌కి %వి%3,383.87 స్థాయికి చేరుకుంది. దీనికి ముందు సెషన్‌లో %వి%3,384 ఆల్‌టైమ్ గరిష్ట స్థాయిని తాకింది. పసిడి ధరలు పెరిగిన నేపథ్యంలో దీనిపై పెట్టుబడులు చేసిన ఇన్వెస్టర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కానీ పసిడిని కొనుగోలు చేయాలని చూస్తున్న వారికి మాత్రం ఈ రేట్లు షాక్ ఇస్తున్నాయి.

**ఇండియాపై ప్రభావం**
ఈ బంగారం పెరుగుదల ప్రభావం భారతదేశం మీద కూడా పడింది. ఈ క్రమంలో ఏప్రిల్ 21న సోమవారం రోజు భారతదేశంలో బంగారం ధరలు కూడా పంజుకున్నాయి. గుడ్‌రిటర్న్స్ డేటా ప్రకారం, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఇప్పుడు రూ.99,860 కి చేరుకుంది. ఇంకా ఇలానే వృద్ధి కొనసాగితే బంగారం కొనాలనుకున్నవాళ్లు ఇంకొంత ఆలస్యం చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు ఈ ధరలు ఈ వారంలో లక్ష రూపాయల స్థాయికి చేరుకునే ఛాన్స్ ఉందని మార్కెట్ వర్గాలు అంటున్నాయి



## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన ఎస్సై

**టీ మీడియా ,ఏప్రిల్ 21, ఆత్మకూరు :**
ఆత్మకూరు పట్టణంలో వాహనదారులకు , ప్రయాణికులకు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి మీటింగులో ప్రయాణికులు మరియు వాహనదారులకు ఈ క్రింది సూచనలు చేశారు.వాహనదారులు తప్పనిసరిగా డాక్యుమెంట్స్ దగ్గర పెట్టుకోవాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, త్రిబుల్ రైడింగ్ చేయరాదని,తాగి వాహనాన్ని నడపరాదని,మైనర్లు అనగా చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు అదేవిధంగాడ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నిడపరాదనివాహనాలు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి. వాహనాలు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు కలిగి ఉండాలనిట్రిపుల్ రైడింగ్ చేయరాదనిసెల్‌ఫోన్ డ్రైవింగ్ అండ్ రైడింగ్ చేయరాదనిశబ్ద కాలుష్యాన్ని చేసే సైలెన్సర్లు వాడరాదనిబైక్ రైసింగ్ చేయరాదు.మొదలగు విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై తో పాటు సిబ్బంది బాలిశ్వర్ రెడ్డి, రమేష్, బాలరాజు, పాల్గొన్నారు.



# ఝార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 8మంది మావోయిస్టులు మృతి

**టి మీడియా, ఏప్రిల్ 21,ఝార్ఖండ్:**
ఝార్ఖండ్ లో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భద్రతా దళాలు జరిపిన ఎదురు కాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు హతమయ్యారు. మృతుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు ప్రయాగ్ మాంఝీ అలియాస్ వివేక్ ఉన్నట్లు సమాచారం. అతడిపై ప్రభుత్వం రూ.కోటి రివార్డ్?ను కూడా ప్రకటించింది.సోమవారం ఉదయం బొకారో జిల్లాలోని లాల్‌పానియా ప్రాంతంలో సీఆర్?పీఎఫ్?కు చెందిన కోబ్రా దళం, రాష్ట్ర పోలీసుల సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. నిఘా వర్గాల సమాచారంతోనే ఈ సెర్చ్ ఆపరేషన్?ను చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉదయం 5.30 గంటల సమయంలో లుగు కొండల ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడినట్లు సీఆర్?పీఎఫ్? అధికారులు తెలిపారు. దీంతో ఇరు పక్షాల మధ్య కాల్పులు జరగగా, 8 మంది మావోయిస్టులు చనిపోయినట్లు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో ఎస్ఎల్ఆర్, రెండు ఇన్సాస్ రైఫిల్, ఒక పిస్టల్?తో పాటు ఎనిమిది మంది మృతదేహాలను? స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మావోయిస్టుల కోసం కూంబింగ్ కొనసాగుతోందని తెలిపారు. అయితే భద్రతా దళాల్లో ఎవరూ గాయపడలేదని అన్నారు. కాల్పులు కొనసాగుతున్నాయని సీఆర్?పీఎఫ్? అధికారులు తెలిపారు.

# రాహుల్ గాంధీకి యూకే పౌరసత్వం

- ఆ దేశానికి లేఖ రాసిన కేంద్రం

**టీ మీడియా ,ఏప్రిల్ 21 , ఢిల్లీ బ్యూరో :**



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బ్రిటిష్ పౌరసత్వం ఉందన్న ప్రచారం నేపథ్యంలో వివరాలు కోరుతూ యూకే ప్రభుత్వానికి లేఖ రాసినట్లు కేంద్రం అలహాబాద్ హైకోర్టుకు సోమవారం తెలియజేసింది. బ్రిటిష్ పౌరసత్వం ఉందని, ఆయన లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ కర్ణాటకకు చెందిన బీజేపీ కార్యకర్త ఎస్ విఘ్నేష్ శిశిర్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని జస్టిస్ ఏఆర్ మసూది, జస్టిస్ రాజీవ్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది.రాహుల్ గాంధీ బ్రిటిష్ పౌరసత్వం గురించి వివరాలు కోరుతూ యూకే ప్రభుత్వానికి కేంద్రం లేఖ రాసిందని, అందువల్ల నివేదికను సమర్పించడానికి మరింత సమయం అవసరమని డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఎస్?బీ పాండే కోర్టుకు తెలియజేశారు. ఈమేరకు రాహుల్ గాంధీ పౌరసత్వానికి సంబంధించిన పత్రాలను మే 5 వరకు సమర్పించాలని కేంద్రానికి హైకోర్టు సమయం ఇచ్చింది.కేంద్ర ప్రభుత్వం గతంలో ఈ అంశంపై సమయం కావాలని హైకోర్టును కోరింది. గతేడాది నవంబర్ 25న పిల్ విచారించిన సమయంలో కేంద్రం నుంచి హైకోర్టు సమాచారన్ని కోరింది. ఆ సమయంలో వివరాలను సేకరించేందుకు సమయం కావాలని అడిగింది. ఇప్పుడు రెండోసారి కేంద్రం సమయాన్ని కోరడం గమనార్హం.రాహుల్ గాంధీ బ్రిటిష్ పౌరుడని నిరూపించే పత్రాలు, బ్రిటిష్ ప్రభుత్వానికి చెందిన కొన్ని ఈమెయిల్‌లు తన వద్ద ఉన్నాయని పిటీషనర్ తన పిల్?లో పేర్కొన్నారు. ఆయన భారతదేశంలో ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హుడని, ఆయన లోక్‌సభ సభ్యతాన్ని రద్దు చేయాలని కోరారు. అయితే రాహుల్ గాంధీ ద్వంద్వ పౌరసత్వంపై తాను రెండు ఫిర్యాదులు పంపానని, కానీ అధికారులు ఎలాంటి చర్య తీసుకోలేదని పిటిషనర్ కోర్టుకు తెలిపారు.



## సీసీ రోడ్లు, కాలువల పనులకు శంకుస్థాపన

- కమిషనర్ గద్దె రాజు

**టీ మీడియా, ఏప్రిల్ 21, రామకృష్ణాపూర్:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో 12వ వార్డులో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆశీస్సులతో గాంధీనగర్ మాజీ కౌన్సిలర్ బొద్దుల రమ్య ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో 40 లక్షల రూపాయల డీఎంఎఫ్టి నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల పనులను పుర కమిషనర్ గద్దె రాజు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వార్డులో ఇంకా ఏమైనా మిగిలి ఉన్న పనులను మాదృష్టికి తీసుకువచ్చినట్లయితే ఆ పనులను ఒక సంవత్సరం లో పూర్తి చేస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి,టిపిసిసి సెక్రటరీ రఘునాథ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, మహిళ నాయకురాలు రాజమని,వనమాల,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2 నాటికి భూ సమస్యల పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి..)

కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని, తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తులున్నాయని ,వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి పేద వాడి కన్నీళ్లు తుడిచేందుకు తీసుకువచ్చిన చట్టం భూ భారతి చట్టం అని, ఈ చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని బాగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే చుట్టంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో పట్టాలిచ్చిన డి-లిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామని తెలిపారు. పునరావాసకాలనీల ఏర్పాటు సందర్భంగా, ఒక చోట నుండి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భంలో రైతులకు ఇచ్చిన భూముల డీ లిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు పడ్డారని, అలాగే డీ నోటిఫికేషన్ భూముల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. తమది సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చేతల ద్వారా నిరూపిస్తున్నామని మంత్రి వెల్లడించారు. సమాశంలో క శాసనసభ్యులు బాలునాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు ప్రసంగించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,దేవరకొండ అదనపు ఎస్ పి మౌనిక, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



## పోషణ పక్వాడ కార్యక్రమం

**టీ మీడియా, ఏప్రిల్ 21, చిన్నంబావి:**
పెబ్బేరు ప్రాజెక్టు చిన్నంబావి మండలంలో మియ్యాపూర్ గ్రామంలో పోషణ పక్వాడ ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోషకాలు గల ఆహారం చిరుధాన్యాలు, ఆకుకూరలు కూరగాయలు, పండ్లు,పాలు, తృణధాన్యాలు, స్థానికంగా అందుబాటులో ఉండే ఆహారం తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా, పంచాయతీ సెక్రటరీ రమేష్, అంగన్వాడి టీచర్లు అనురాధ, సుజాత, ఆశ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పన కోసం మూడంచెల వ్యూహం

(మొదటిపేజీ తరువాయి..)

కమీషన్ ప్రక్షాళన చేసి జాబ్ కేలండర్ విడుదల చేసామని, మొదటి దశలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 56 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలోనే మరో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని అన్నారు.రెండవ దశలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న గ్లోబలైజేషన్ లో భాగంగా వస్తున్న మార్పులను అలవర్చుకొని బహుళ జాతుల సంస్థలకు రాష్ట్రంలో అవసరమైన వనరులు కల్పించి భారీ ఎత్తున పెట్టుబడులు, వీటి ద్వారా యువతకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు సాధిస్తున్నామని అన్నారు. మూడవ దశలో ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యువతకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని, స్వయం ఉపాధి కోసం ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు కేటాయించామని అన్నారు. చదువు పూర్తి చేసుకున్న వారు ఖాళీగా ఉండకుండా, సొంత ఆదాయంతో ముందడుగు వేసేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని, ఇక్కడ ఉద్యోగం పొందిన వారు ఇక్కడితోనే ఆగిపోకుండా ఇది మొదటి మెట్టుగా భావించి వచ్చిన జీతంతో వారి జీవితంలో పెట్టుకున్న గొప్ప లక్ష్యాలను సాధించాలని సూచించారు. నేడు మధిర పట్టణంలో నిర్వహించే జాబ్ మేళా ద్వారా ఒకే రోజు 5 వేల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. యువత రాష్ట్రానికి గొప్ప వనరు అని, రాష్ట్ర జిడిపి పెరుగుదలకు, కుటుంబ బాగు కోసం, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. ఖాళీగా ఉండే యువత సంఘ విద్రోహ శక్తులకు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని, చివరి వయసులో తల్లిదండ్రులను బాధపడకుండా చూసుకోవాలని, యువత సన్మార్గంలో నడిచేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్రంలోని యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 65 ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసిందని అన్నారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఆలోచనతో 60 యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి ఒకేసారి 11 వేల 600 కోట్ల నిధులను కేటాయించిందని, ఈ పాఠశాలల ద్వారా నాలుగో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అప్ గ్రేడ్ చేసి అన్ని వసతులు కల్పిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి జీవితంలో విజయం సాధించేందుకు మనపై నమ్మకం ఉండడం చాలా ముఖ్యమని, చిన్న ఉద్యోగమైన మనం చేరితే మనలో విశ్వాసం పెరుగుతుందని, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇది తోడ్పాటు అందిస్తుందని అన్నారు.

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి..)

తదుపరి పోప్‌ను రహస్య ఓటింగ్ ద్వారా కార్డినల్స్ కాలేజ్ ఎన్నుకోనుంది.

**భారత పర్యటన వేళ..**
వాస్తవానికి పోప్ ఈ ఏడాది భారత్?లో పర్యటించాల్సి ఉంది. కాథలిక్ చర్చి జూబ్లీ ఇయర్ వేడుకల కోసం ఆయన భారత్?కు రావాల్సి ఉంది. గతేడాది డిసెంబర్‌లో కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ ఆయన్ను ఆహ్వానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతినిధి బృందం స్వయంగా ఆయన్ను కలిసింది. అయితే పోప్? అనారోగ్యం కారణంగా ఆ షెడ్యూల్ వాయిదా పడుతూ వస్తోంది. ఈ క్రమంలో ఆయన కన్నుమూశారు.

## భారత ప్రజలపై పోప్ అభిమానం ఎంతో విలువైంది

- మోదీ సహా పలువురి సంతాపం



**టీ మీడియా ,ఏప్రిల్ 21 , ఢిల్లీ బ్యూరో :**
కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూసిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ జాతీయధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా పలువురు నాయకులు సోషల్?మీడియాలో విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు సంతాపం తెలుపుతూ సోమవారం పోస్టులు పెట్టారు.

**బాధితుల్లో ఆశ అనే స్ఫూర్తిని రగిలించిన పోప్ : మోదీ**
"పోప్ ఫ్రాన్సిస్ మరణం చాలా బాధాకరం. మిలియన్ల మంది కరుణ, మానవత్వం, ఆధ్యాత్మిక ధైర్యానికి ప్రతీకగా గుర్తుండిపోతారు. చిన్న వయసు నుంచే ఆయన క్రీస్తు ఆశయాల కోసం పనిచేశారు. పేదలు, విధివంచితుల కోసం ఆయన సేవలు చేశారు. బాధితుల్లో ఆయన ఆశ అనే స్ఫూర్తిని రగిలించారు. నేను ఆయనతో భేటీ అయినప్పుడు అన్నివిధాలా, సమ్మిళిత అభివృద్ధి విషయంలో నిబద్ధత నన్ను ప్రభావితం చేసింది. భారత ప్రజలపై ఆయన అభిమానం ఎంతో విలువైంది" అంటూ ప్రధాని మోదీ రాసుకొచ్చారు.

## తెలుగు రాష్ట్రాల న్యాయమూర్తులు బదిలీ

**టి మీడియా, ఏప్రిల్ 21, హైదరాబాద్:**



తెలుగు రాష్ట్రాల ఏడుగురు హైకోర్టు న్యాయమూర్తులను బదిలీ చేస్తూ సుప్రీం కోర్టు కొలీజియం నిర్ణయం తీసుకుంది. ఇందులో కర్ణాటక హైకోర్టుకు చెందిన నలుగురు న్యాయమూ ర్తులు ఉన్నారు. తెలంగాణకు చెందిన ఇద్దరు, ఆంధ్రప్రదేశ్?కు చెందిన ఒకరు ఉన్నారు. ఈ మేరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆమోదించింది. ఏప్రిల్ 15 నుంచి 19 వరకు జరిగిన కొలీజియం సమావేశాల్లో ఈ నిర్ణయం తీసుకుంది.జస్టిస్ హేమంత్ చందన్?గౌడర్ కర్ణాటక హైకోర్టు నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ కోరగా కొలీజియం ఆమోదం తెలిపింది. మరో న్యాయమూర్తి జస్టిస్ కృష్ణన్? నటరాజన్ కేరళ హైకోర్టుకు కోరగా ఓకే చెప్పింది. జస్టిస్ నెరనహళ్లి శ్రీనివాస్ సంజయ్ గౌడను గుజరాత్ హైకోర్టుకు, జస్టిస్ దీక్షిత్ కృష్ణ శ్రీపాద్?ను ఒడిశా హైకోర్టుకు బదిలీ చేసింది. వీరితో పాటు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పెరుగు శ్రీ సుధను కర్ణాటకకు, జస్టిస్ కాసోజు సురేందర్?ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేసింది..ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కుంభ జడల మన్మధరావును కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలీజియం నిర్ణయం తీసుకుంది.

## పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల

- సీఎం ఎ.రేవంత్ రెడ్డి సంతాపం

**టీ మీడియా,ఏప్రిల్ 21,హైదరాబాద్ బ్యూరో:**
ప్రపంచ క్రైస్తవులకు మార్గదర్శి, రోమన్ కాథలిక్ చర్చి పరమ గురువైన పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. క్రైస్తవ సమాజానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోప్ గారి అనుయాయులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ప్రేమ, కరుణ మార్గాలను బోధిస్తూ, పేదల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, శాంతి స్థాపన, అంతర్ధార్మిక సామరస్యం కోసం పోప్ ఫ్రాన్సిస్ గారు చేసిన కృషి అసాధారణమని, స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి గారు కొనియాడారు.అర్జెంటీనాలో సామాన్య కుటుంబంలో జన్మించి, పోప్ స్థాయికి ఎదిగిన ఆయన, తన నిరాడంబర జీవనశైలితో, ప్రజలకు చేరువై, వాటికన్ సిటీని, పోప్ స్థానాన్ని సామాన్యులకు మరింత సన్నిహితం చేసిన మహోన్నత గురువర్యులుగా చరిత్రలో నిలిచిపోతారని ముఖ్యమంత్రి గారు అన్నారు. అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన పోప్ ఫ్రాన్సిస్ గారి బోధనలు మరియు సేవలు రాబోయే తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ దుఃఖ సమయంలో క్రైస్తవ సమాజానికి అండగా నిలుస్తున్నామని ముఖ్యమంత్రి గారు భరోసా ఇచ్చారు. పోప్ ఫ్రాన్సిస్ గారి ఆత్మకు శాంతి, ఆయన భక్తులకు మనోధైర్యం కలగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

## పశువుల కోసం 12,000 నీటి తొట్టెలు

- ఒక్కో నీటితొట్టెలో 3000ల లీటర్ల నీరు

**టీ మీడియా,ఏప్రిల్ 21, అమరావతి :**



వేసవి రీత్యా పశువుల తాగునీటి అవసరాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 12,000ల నీటితొట్టెల నిర్మాణం పూర్తి చేసినట్టు పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ వెల్లడించింది. రూ.67.5 కోట్ల వ్యయంతో మొత్తం 15,000ల నీటితొట్టెలను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేసింది. ఇందులో భాగంగా పశుసంవర్ధక శాఖ గుర్తించిన ప్రాంతాల్లో గ్రామీణ ఉపాధి హామీ నిధులతో వీటి నిర్మాణం చేస్తున్నట్టు పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ వెల్లడించారు.ఒక్కో నీటితొట్టె ద్వారా 3000ల లీటర్లు మొత్తంగా 4.5 కోట్ల లీటర్ల నీటిని నిల్వ చేసే అవకాశం ఉందని కృష్ణతేజ పేర్కొన్నారు. తద్వారా 15 లక్ష మూగజీవాలకు తాగునీటి వసతిని కల్పిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. పశువుల నీటితొట్టెల నిర్మాణం కారణంగా పాల ఉత్పత్తి పెరిగి రైతులకు రోజూ రూ.5 నుంచి 6 కోట్ల మేర అదనపు ఆదాయం వస్తుందని కృష్ణతేజ వివరించారు.